# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



## ఎకోపార్క్ జిల్లాకే తలమానికం



( వివరాలు లోపలి పేజీలో

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతం



### ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి
### జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని తొర్రూరు గ్రామ పంచాయితి పరిధిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అదేవిధంగా గూడూరులో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కాంటా కొరకు బస్తాలలో ధాన్యాన్ని నింపుతున్న తీరును, ధాన్యం కొనుగోలు రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఓఎంపీఎస్‌లో నమోదుచేసి రైతుల దాన్యం కొనుగోళ్ల వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అనంతరం గూడూర్ గ్రామంలోని గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించి పర్యవేక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే బోధనా నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పది ఫలితాల్లో విద్యార్థులకు 10/10 జీపీఏ సాధించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహశిల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ రాకేష్, కళాశాల ప్రిన్సిపల్ రేణుక రాథోడ్, తదితరులున్నారు.

## ప్రజలు భయాందోళన చెందవద్దు

### చెట్లు కూలడానికి భూకంపానికి ఎలాంటి సంబంధం లేదు
### అమ్మవార్ల దీనెనలతో జిల్లాలో ఎలాంటి నష్టం జరగలేదు
### సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** సమ్మక్క సారలమ్మ దీనెనలతోనే బుధవారం ఉదయం సంభవించిన భూకంపంతో జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నా. బుధవారం సాయంకాలం తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ దర్శించుకున్నారు. అనంతరం మేడారంలోని అమ్మవార్ల పూజారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 4న దట్టమైన అటవీ ప్రాంతంలో టోర్నోడో కారణంగా వేలాది చెట్లు నేలమట్టం కావడానికి బుధవారం ఉదయం జరిగిన భూకంపానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భూమిలో జరిగిన కొన్ని చర్యల వలన భూకంపం వస్తుందని, భూమిపైన జరిగిన కొన్ని చర్యల వలన చెట్లు కూలిపోతాయని తెలిపారు. రెండు సంఘటనలు ములుగు జిల్లాలోనే జరగడంతో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఇలాంటి సంఘటన జరగడం సహజమని అన్నారు. బుధవారం ఉదయం 7 గంటల 27 నిముషాల సమయంలో 6 సెకండ్ల నుండి 8 సెకండ్ల మధ్యన భూకంపం సంభవించిందని దీనితో జిల్లాలో జరిగిన నష్ట వివరాలను తెలుసుకోవడం కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తం చేయడంతో పాటు పూర్తి వివరాలను తీసుకోవడం జరిగిందని, ఒకచోట పాక్షికంగా ఇల్లు దెబ్బతిన్నట్లు అధికారులు వివరించారని తెలిపారు. ఈ రోజు ఉదయం జరిగిన సంఘటనతో తాను సైతం తన ఇంటి నుండి బయటకు వచ్చానని, ఇలాంటి సంఘటన జరిగిన సమయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులకు తెలపాలని అన్నారు. కలెక్టర్ వెంట మేడారం ఈవో రాజేందర్, అమ్మవార్ల పూజారులు పాల్గొన్నారు.

### ఇందిరా మహిళా శక్తి సంఘాలకు
## రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** ఇందిరా మహిళా శక్తి సంఘాలకు ఎస్సీ,ఎస్టీ, బిసీ కార్పోరేషన్‌కు బ్యాంకు లింకేజ్ ఋణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బ్యాంకర్లను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, కార్పోరేషన్,ఎస్టీ కార్పోరేషన్, బీసీ కార్పోరేషన్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ,ఇందిరా క్రాంతి వంటి ప్రాధన్యత గల పథకాల కింద ఋణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. ఇందిరా మహిళా వక్తి సంఘాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మహిళలను కోటేశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు సహకారాలు అందించాలన్నారు. సామాజిక ఆర్థిక స్థిరత్వం , సాదించడంలో మహిళా పాత్రను పెంపొందించేందుకు ఋణాలు అందిం చాలని కలక్టర్ పేర్కొన్నారు. ఋణాలు ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత ,వేగం అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్యాంకులు ఋణగ్రహితలు మద్య సమన్వయానికి ప్రాదాన్యం ఇచ్చి అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. ఋణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్నా చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన భాద్యత బ్యాంకులదేనని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాల ద్వార సామాజిక ప్రయోజనాలను సాధిం చడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌బిఐ మేనేజర్ తాన్య, నాబార్డ్ డిడి ఎం కృష్ణ తేజ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్‌రెడ్డి , జానకీ రెడ్డి, జిల్లా వ్యవసాయ అదికారి శివప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ అదికారి వసంత కుమారి పిడి మెప్మా, గీత ఈడి ఎస్సీ కార్పోరేషన్ రామాచారి ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ జనగామ

### ఐదు నిమిషాల పాటు భూ కదలిక




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ ఒక్కసారిగా ఉల్కిపడింది. ఎన్నడు లేని విధంగా భూ కదలిక జరిగింది. బుధవారం ఉదయం 7.27 గంటల సమయంలో మూడు నుండి ఐదు సెకన్ల పాటు భూమి కంపించింది. దీనితో ఒక్కసారిగా ప్రజలు ఉల్కి పడ్డారు. భవనాల కదలికతో పాటు ఇంట్లో సామాగ్రి సైతం కదలింది. జనగామ పట్టణంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ ఇది జరిగింది. పాలకుర్తి, స్టేషన్‌ఘనపూర్, రఘునాథపల్లి, జనగామ ఇలా అనేక చోట్ల భూ కదలికలు జరిగాయి. ఐదు నిమిషాల పాటు మాత్రమే కదలిక రావడంతో ఎలాంటి నష్టం జరగలేదు. జనగామ పట్టణంలోని పాతబీటు బజారులు గ్లాస్‌లు కిందపడడం, ఒక్కసారిగా కదలికలు కనిపించడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. ఎందుకు ఇలా జరిగిందని ఉక్కిరిబిక్కిరయ్యారు. చివరి భూ కదలిక ములుగు నుండి మొదలుకొని యాదాద్రి వరకు జరిగిందని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడు జరగలేదు. అయితే 35 కీలో మీటర్ల లోతులో భూభ్రమనం జరిగిందని, 10 కిలో మీటర్ల లోతులో జరిగితే నష్టం వాటిల్లేదని పలువురు నిపుణులు తెలపడం మరెప్పుడైనా భారీ సంఘటనలు జరుగుతాయా అన్న భయంలో జనం ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



ప్రజాపక్షం/రాయపర్తి : మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడ బిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని అన్నా రు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షే మంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ విజయోత్సవ సభకు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/కమలాపూర్ : పెద్దపల్లిలో జరుగుతున్న నిరుద్యోగ విజయోత్సవ మహాసభకు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం నుండి బయలుదేరిన బస్సులను కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు పెద్దపల్లి మహాసభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, మాజీ ఎంపిపిలు తడక తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, మాజీ ఎంపిటిసి మౌటం కుమారస్వామి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## కూడా చైర్మన్‌కు సన్మానం

ప్రజాపక్షం/కమలాపూర్:ప్రజాపాలన పండుగ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీగా నియమితులై కమలాపూర్ మండలానికి విచ్చేసిన ఇనుగాల వెంకట్రామిరెడ్డి ని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, దేశిని ఐలయ్యగౌడ్,కాంగ్రెస్ సీనియర్ నేతలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మహా అన్నప్రసాద కార్యక్రమం



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మా శాస్త్ర అయ్యప్ప స్వామి దేవా లయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా 21 వ రోజు అన్నప్రసాద ఘనంగా బుధ వారం నిర్వహించారు. అన్నదాతలుగా నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి సుంకరి సంతోష్ రెడ్డి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సంతోష్ రెడ్డి కుటుంబ సభ్యులు మహా గణపతి హోమం చేసి అయ్యప్ప స్వామికి పాలు,పెరుగు, నెయ్యి, తేనే లతో పాటు పంచామృత అభిషేకాలు చేయాగా ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా, ఫ్రాన్స్ లు మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు చేపట్టారు. వారితో పాటు మహా అన్నప్రసాద దాతలు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, తక్కలపల్లి యుగంధర్ రావు, ఆలయ సిబ్బంది దేశి రాము తదితరులు పాల్గొన్నారు.


# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

### డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి




ప్రజాపక్షం / నర్సంపేట : పేద మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నర్సంపేట నియోజకవర్గం యాత్ర ప్రముఖ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తా మని, ఇప్పటివరకు ఇవ్వ లేదు. ఇప్పటికైనా ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సపోటా మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే ఖానాపురం మండలం అశోక్ నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోధక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఎప్పటి వరకు నెరవేరలేదన్నారు. కొన్ని సంవత్సరంల నుండివెనుకబడినప్రాంతాలు అయిన శాంతినగర్, లెనిన్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పాత నర్సంపేట, తెలంగాణ కాలనీ, వీటిని 11 సంవ త్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు.. కనీసం వారి బాధలు చూసిన నాయకుడు లేదు ఇదేనా మార్పు రావడం అంటే అని అన్నారు.రైతు భరోసా హామీని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే అమలు చేయాలని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, నర్సంపేట కాంటెస్టెంట్ అభ్య ర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసుశ్రీనివాస్, అజ్మీర శ్రీనివాస్, జిల్లాకార్యదర్శి గు డిపూడి రాధాకృష్ణ,ఎస్టీ మోర్చజిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న,జిల్లా అధికార ప్రతినిధి మల్యాలవినయ్,ఓబీసీ మోర్చా జిల్లాప్రధాన కార్యదర్శి పంజాల రాము, నియోజకవర్గ యాత్ర సహా ప్రముఖ్ తడుక వినయ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# భూ ప్రకంపనలతో పరుగులు తీసిన ప్రజలు



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో బుధవారం ఉదయం ఏడు గంటల 26 నిమిషాల నుండి ఒక రెండు నిమిషాల సమయంలోభూమి నుండి విపరీతమైన శబ్దం చేస్తూ భూమి నుండి రావడంతో మండలంలోని పనికర, దీక్ష కుంట, మండల కేంద్రం నెక్కొండ తొ సహా అన్ని గ్రామాలలో భూమి కనిపించినట్టు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. కొన్ని గ్రామాలలో గృహపకరణాలు గ్లాసులు, తెలికపాటి వస్తువులు కిందపడినట్టు, మరికొన్ని గ్రామాల్లో ప్రజలు భయంతో ఇల్లు విడిచి బయటకు పరుగులు తీశారు. డిజె సౌండ్ మాదిరి భూమి నుండి కొన్ని క్షణాలు కనిపించింది. సోషల్ మీడియా పాలు గ్రూపులలో రాష్ట్రవ్యాప్తంగా భూమి పంపించినట్టు రిక్టర్ స్కేల్ పై 5.03 పాయింట్ గా నమోదైనట్టు, ఈ భూకంపం ములుగు జిల్లా కేంద్రంగా పరిగణించారు. భూమి లోపల 40 కిలోమీటర్ల లోతు నుండి భూమి లొ నుండి శబ్దాలు వినిపించిన యని మద్యమాలలో ప్రచారం జరిగింది. అయితే ప్రజల్లో ఇంకా భయం తొలగిపోలేదు. భూకంపాలు వచ్చిన వారంలో లేదా నెలలోవస్తాయనేదితాయనేది ఒక అపోహ ఇది ఎంతవరకు నిజమో కానీ ప్రజలు మాత్రం తీవ్రమైన భయాందోళనలో ఉన్నారు.

# రామప్పలో ఘనంగా మహారుద్రయాగం నిర్వహణ

### హాజరైన బైరెడ్డి భగవాన్ రెడ్డి,బండి శ్రీనివాస్



ప్రజాపక్షం/వెంకటాపూర్ : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం, పంచాయితీరాజ్, గ్రామీ ణాభివృద్ధి, స్త్రీశిశు, సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ సూచనలతో బుధవారం వెంకటాపూర్ (రామప్ప)మండలంలోని పాలంపేటలో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవా లయంలోని శ్రీ రామలింగేశ్వరస్వామికి దేవాదాయధర్మాదాయ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన మహా రుద్రయాగం కార్యక్రమానికి బైరెడ్డి భగవాన్ రెడ్డి, బండి శ్రీనివాస్ హాజరైనారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ మహా రుద్రయాగంలో భాగంగా పండిత,పామరుల సమక్షంలో,వేదమంత్రాలు పఠిస్తూ,అంగరంగ వైభవంగా రుద్రేశ్వరుని నామం జపిస్తూ హోమ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి.భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుకాసిడి శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుకట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్, మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులుమైస.ప్రభాకర్, గ్రామకమిటీ అధ్యక్షులు తోట భద్రయ్య పాల్గొని విజయవంతం చేశారు.

## 360వ రోజు అన్నదానం



ప్రజాపక్షం/వరంగల్ : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 360వ రోజు అన్నదాన కార్యక్రమం తిప్పలూరు, కడప జిల్లాకు చెందిన ఉమామహేశ్వరి రామసేసయ్య దంపతుల కుమారుడు కార్తీక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ లోని ఆటో నగర్‌లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో ఉన్న చిన్నారులకు 360వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, పాల్గొన్నారు.

## నర్సంపేటలో నిరసన ర్యాలీ




ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట పట్టణంలో బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులకు నిరసనగా, ఇస్కాన్ స్వామి చిన్మయ దాస్ ప్రభువును వేంటనే విడుదల చేయాలని కోరుతూ విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు అంద్రు వనజ, కార్యదర్శి వేల్పుల శ్రీధర్ ట్లాడుతూ బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ఆపాలన్నారు. ఈఘునటపై ప్రపంచ హిందువులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాల నాయకులు, బంధువులు పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలున్న ఆహార పదార్థాలను బుజించినట్లయితే గర్భిణీ బాలింతలతో పాటు పుట్టిన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని 40వ డివిజన్ కార్పోరేటర్ మరుపల్ల రవి అన్నారు. బుధవారం ఉర్సు సీఆర్‌సీ భవన్‌లో అం గన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పోరేటర్ మరుపల్ల రవి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మాధవి, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, పిల్లలు, ఆయాలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/నర్సంపేట : పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1988 పదవ తరుగతి విద్యార్థులు ఉప్పరపల్లి లో బుధవారం నిర్వహించారు. అనాటి గురువులు లక్ష్మిరెడ్డి , మల్లారెడ్డి, లింగయ్య , జగదీశ్వర్ , ఋషి , వల్బోజు రవి , మామిడి వీరయ్య , భద్రయ్యలను శాలువతో, మెమెంటో సత్కరించారు. 36 సంవత్సరాల తర్వాత కలుసుకొని గత అనుభవాలను పంచుకున్నారు. ఒకరిని ఒకరు పకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగిశెట్టి ప్రసాద్, అందే యాదగిరి, భూపతి వీరన్న, అడ్డగట్ల రమేష్ ,శివకుమార్, సోమేశ్వర్ ,ఉడుగుల రాజమౌళి, ఉరుల శ్రీనివాసు ,దాసరి శ్రీనివాసు, చీకటి శ్రీనివాసు ,పసునూరి శ్రీనివాసు, పాల్గొన్నారు.

## చేతిరాతపై శిక్షణ

**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండల కేంద్రం లోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో అందమైన చేతిరాత అందరికి సాధ్యమే అనే నినాదంతో పాఠశాలలో ప్ర ముఖ చేతి రాత నిపుణుడైన గుర్రం శ్రీహరి ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు విద్యా ర్థులకు అందమైన చేతిరాతతో పరీక్షలలో సులువుగా మార్కులు తెచ్చుకునే విధానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తోటకూర పాండు కృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ తోటకూర స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మహాసభలకు హాజరైన ఆర్యవైశ్యులు

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** ఏపీ రాజకీయ ప్రస్థానంలో తనకంటూ ఒక చరిత్ర కలిగిన మాజీ సీఎం కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి మహాసభలకు జఫర్‌గఢ్ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఆధ్వర్యంలో రోశయ్య వర్ధంతి సభలకు మండల శాఖ అధ్యక్షులు రేవూరి రమేష్ నేతృత్వంలో తరివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య సంఘం హాల్‌లో రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గందె సోమన్న, బోనగిర శ్రవణ్, దొడ్డ రమేష్, శ్రీనివాస్, అంచూరి యుగెందర్, దాంశెట్టి సోమేశ్వర్, బజ్జూరి సుధీర్, బజ్జూరి సంతోష్, శ్రీనివాస్, పూర్ణచందర్, రాజు, శ్రీధర్, రమేష్, అనిల్, వెంకన్న, రవి, పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులను నిషేధించాలని గాంధీ విగ్రహానికి వినతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గంలో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్‌షాపులను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని బుధవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు రమేష్ మాట్లాడుతూ బెల్ట్‌షాపుల వల్ల యువకులు, కార్మికులు, రైతులు, ప్రజలు మద్యానికి బానిసై విచక్షణ కోల్పోయి కుటుంబాల కలహాలకు దారి తీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మదార్, సంపత్, ఇంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం**
మండలంలోని జీడికల్ గ్రామంలోని గల, శ్రీ రామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో హుండీలు లెక్కింపు ఆదాయం, రెండు లక్షల 77 వేల రెండు వందల తొంబై తొమ్మిది రూపాయలు ఆదాయం సమకూరినట్లు దేవాలయం వంశీ, అనంతరం ఆయన మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల భాగంగా హుండీలు ఏర్పాటు చేశామని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, మూర్తి, దేవాలయ డైరెక్టర్లు, శ్రీధర్ రెడ్డి, ఆలయ సిబ్బంది మల్లేశం, భరత్ పాల్గొన్నారు.

# రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



**ప్రజాపక్షం/కమలాపూర్ :** ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య హెచ్చరించారు. కమ లాపూర్ సిహెచ్‌సి ఆసుపత్రి వైద్య సిబ్బంది పనితీరు కావాల్సిన పరికరాలు, డాక్టర్లు మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలు గూడూరు, అంబాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న వ్యాధీ నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించి సమయపాలన, అన్ని జాతీయ కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్, ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ హెల్త్ డాక్టర్ నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్ మాధవి, డాక్టర్ అరుణ్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు, సిస్టర్లు, ల్యాబ్ టెక్నిషియన్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



సిఐటియు, కెవిపిఎస్ సెమినార్ లో వక్తలు

**ప్రజా పక్షం/హసన్ పర్తి :** భారత రాజ్యాంగ నిర్మాత, భరతరత్న డా. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు.బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో హసన్ పర్తి మండల సీఐటీయూ, కేవీపీఎస్ కమిటీల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించి,75 సంవత్సరాల స్వతంత్ర చరిత్ర భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ అధ్యక్షతన వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిఐటియు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరయ్యారు.వక్తలు మాట్లాడుతూ స్సీ ఎస్టీ వెనుకబడిన తరగతుల ప్రజలందరికి యొక్క హక్కులు కాపాడడం కోసం నిరంతరం రాజ్యాంగాన్ని కాపాడటం కోసం అహర్నిశలు కృషిచేయాలన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టి కల్ 14 అధికరణలో మనుషులంతా సమానమే అనే 3,5 వరకు ప్రాథమికుల హక్కుల అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికైనా భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత దళితులుగా,కార్మికులుగా మనందరిపై ఉన్నదని వారు అన్నారు. స్వేచ్ఛ సమానత్వాన్ని ఆర్థిక సమానత్వాకోసం ప్రతి భారత దేశంలో ఉన్న పౌరుడు సమానం అనే ఆలోచనతో ముందుకు సాగడం కోసం విద్యావంతులుగా మారడం కోసం నిరంతరం కృషి చేస్తుందని, వివేక్షత రూపాలపై నిరంతరం ఆందోళన పోరాటాలని ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి రజిత, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మంద మల్లేశం, ఎర్ర నరేష్ , బొంకూరి నాగరాజ్, సంఘాల రాజు, అన్వేష్, రోహిత్, సుజాత, శ్రీలత, సందీప్, బిక్షపతి, సురేష్,దేవమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# హోండా అమేజ్ 3జి కారు విడుదల




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ పరిధి 28వ డివిజన్ సమీపంలో ప్రముఖ గ్రీన్ హోండా కారు షోరూమ్‌లో బుధవారం కొత్త అమేజ్ 3జి కారును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ అనిల్‌కుమార్ మార్కెట్‌లోకి విడుదల చేశారు.కపిల్ మోటార్స్ ఎండీ కపిల్ ప్రసాద్ మాట్లాడుతూ.. అమేజ్ 3జి కారులో ఆరు ఎయిర్ బ్యాగ్స్, అడాస్ లెవల్ 2, వెనుక ఏసీ వెంట్స్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్, లేన్ వాచ్ కెమెరా ముందు, వెనుక ఆర్మ్ రెస్ట్, వాక్ అవే హెడ్‌లైట్ కంట్రోల్, ఆటోమేటిక్ ఆటో లాక్స్4,స్పీకర్లు, 2 ట్యూటర్లతో ఫ్యూచర్స్ ఉన్నాయ న్నారు. కారు ఎక్స్ షోరూమ్ ధర రూ. 7,99,900ల నుంచి ప్రారంభమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేక్, సారంగ్, పరమేశ్వర్, మధుబాబు, రాకేష్, రంజీత్, కావ్య, దినేష్, సుభాష్, చందు, దేవేందర్, నవీన్, నాగరాజు, ప్రశాంత్, శ్రీనివాస్, రాగిణి, గీత తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఉమ్మడి జిల్లాలో స్వల్ప భూకంపం



### ములుగు కేంద్రంగా 225 కి. మీ మేర ప్రకంపనలు

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : వరంగల్,** హనుమకొండతో సహా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం భూమి కంపించింది.వరంగల్ నగరంతో పాటు హనుమకొండ లో 7:28కి రెండు, మూడు సెకన్ల పాటు కంపించిన భూమితో ప్రజలు ఆందోళన చెందిన చెందారు. స్వల్ప కాలమే భూమి కంపించి నట్లు కనిపించినా గతంలో ఎన్నడూ ఈ ప్రాంతంలో ఇలాంటి అనుభవం ఎదురుకాకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. మంచంపై నిద్రించిన వారికి, కూర్చున్న వారికి కొద్ది సెకన్ల పాటు అటూ ఇటూ ఊపినట్లి అనుభూతి చెందారు. దీంతో కాలనీలలోని ప్రజలు బయటికి వచ్చి చర్చించుకోవడం కనిపించింది.కాగా ఈ స్వల్ప భూకంపం ములుగు కేంద్రంగా 225 కిలోమీటర్ల మేర విస్తరించి ప్రకంపనలు వచ్చినట్లు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడిగా రణధీర్‌రెడ్డి నియామకం



**ప్రజాపక్షం / వేలేరు** రాష్ట్రవ్యాప్తంగా వివిధమండలాల యూత్ అధ్యక్షుని ఎన్నికలు గతంలో జరుగగా వేలేరు మండల యూత్ కాంగ్రేస్ పార్టీ మండలఅధ్యక్షుని ఎన్నికకోసం హోరాహోరిగా ఆన్‌లైన్‌లో ఎన్నికలు నిర్వహించి మండలయూత్ అధ్యక్షుని నియామానికి బుధవారం ఫలితాలు వెలువడగా మండల కేంద్రానికి చెందిన గంగుల రణధీర్‌రెడ్డి అధ్యక్షునిగా నియామకం జరిగింది ఈ సందర్భంగా రణధీర్‌రెడ్డి మాట్లాడుతూ నానియామకం కోసం సహాయసహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలుపు తున్నానని కాంగ్రేస్ పార్టీ అధినాయకత్వం ఆదేశానుసారం పార్టీఅభివృద్ధి కోసం కృషిచేస్తానని తెలిపారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన



**ప్రజాపక్షం / వేలేరు :** నేటి సమాజంలో సైబర్ క్రైమ్ నేరగాల్లు రోజురోజుకు అనేక రకాల ఆకర్షనీయమైన పద్దతులతో ఆకర్శించి బ్యాంక్ ఖాతాలో ఉన్న లావాదేవీలను దోచుకుంటున్నారు,అలాగే మైనర్ బాలులు మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్,గుట్కా,లాంటి మత్తు పదార్థాలకు బానిసై నిండు నూరేళ్ల జీవితాలను కోల్పోవడం జరుగుతోందని ట్రైనీ ఎస్సై అర్చన అన్నారు.బుధవారం వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి గ్రామశివారులోని కస్తూర్భాగాంధి పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి ఆద్వర్యంలో సైబర్‌క్రైమ్,మత్తు పదార్థాలపై పాఠశాల విధ్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై అర్చన,పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న,కానిస్టేబుల్ దేవరాజు,హోమ్ గార్డు కుమార్, పాఠశాల సిబ్బంది విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజును జిల్లా కలిశారు. జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదరణ లేనందున ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని, రాబోవు ఇందిరమ్మ పథకం వర్తింప జేసే విధంగా ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు సందెల రాజు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, గౌరవ అధ్యక్షులు సింగారపు బాబు, రాజారపు బిక్షపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, కోడేపాక శ్రీకాంత్, పోగుల రాజకుమార్, ఎర్ర కుమార్, జన్ను అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. బుధవారం వరంగల్‌లోని ఓ సిటీలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్‌రావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. దాదాపు నాలుగు గంటల పాటు ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీ కరించిన కొండా మురళీధర్‌రావు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశిం చారు. పలువురు వినతులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజల శ్రేయస్సే పరమావధిగా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానన్నారు. తనను ఏ సమయంలోనైనా కలువచ్చని కొండా మురళి ప్రజలకు సూచించారు. ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో, రాంనగర్‌లో తమ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు.

## స్వల్పంగా కంపించిన భూమి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఉమ్మడి మండలంలో స్వల్పంగా భూమి కంపించింది బుధవారం మండలంలోని సూరారం,అంబట్‌పల్లి, బెగ్లూర్,బొమ్మాపూర్ తదితర గ్రామాలతో పాటు ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉదయం 7 గంటల ప్రాంతంలో కొన్ని సెకండ్ల పాటు స్వల్ప భూ ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గోదావరి పరీవాహక గ్రామాలతోపాటు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలోని పలు గ్రామాల్లో భూమి కంపించినట్లు తెలిసింది.

## కాళేశ్వరంలో భూప్రకంపనలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో బుధవారం ఉదయం 7: 27 గంటలకు 2 నిమిషాల పాటు భూ ప్రకంపనలు చోటు చేసుకోగా భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5.3గా నమోదైంది. భూప్రకంపనలతో భయాందోళనలు చెందిన ప్రజలు ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనల ప్రభావం అధికంగా ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. అటు సరిహద్దు మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలో కూడా భూకంపం సంభవించింది.

## పోలీసుల విస్తృత తనిఖీలు



**ప్రజాపక్షం/టేకుమట్ల :** మావోయిస్టుల వారోత్సావాల సందర్భంగా ముందస్తు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు మండలంలోని వెలిశాల లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేశారు. మంగళవారం మండలంలో ఎస్సై గోగికారి ప్రసాద్ అదేశాల మేరకు ఏఎస్సై దాట్ల కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఏఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ మావోయిస్టు వారోత్సావాల సందర్భంగా అనుమనిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీ



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బధవారం కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీంలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు.విధులు నిర్వహించే సిబ్బందికి రికార్డ్‌లు,కేసుల పురోగతిపై సలహాలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో సిఐ రాంచందర్ రావు,ఎస్సై పవన్ కుమార్ ఉన్నారు.

## హామీలతో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/టేకుమట్ల :** బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అదేశాల మేరకు భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్,రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి పిలుపుతో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బైక్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా భాజపా అధ్యక్షుడు ఏడునూతల నీషిధర్ రెడ్డి హాజరై జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే ప్రజధనంతో ప్రభుత్వ సంబరాలు చేసుకోంటుందని విమర్శించారు.వంద రోజుల్లో గ్యారంటీలను పూర్తిచేస్తామని సంవత్సర కాలంలో హామీలు అమలు చేయలేక పోయిందని అన్నారు.కేసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో మూటగట్టుకున్న పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక్క ఏడాదిలోనే ముటగట్టుకుందన్నారు.ప్రజాక్షేత్రంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగడుతాం అని తెలిపారు.తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం అని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కేవలం శిలాఫలకాలు వేయడమే తప్ప అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాడని అన్నారు.స్థానిక ఎన్నికల్లో బిజేపి అధిక స్థానాలు వస్తాయాని వారు ధీమ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్,వెన్నంపెల్లి పాపన్న,లింగంపెల్లి ప్రసాద్ రావు,మోరే రవిందర్‌రెడ్డి,సయ్యద్ గలిఫ్,జగ్గయ్య,రామచంద్రరావు,కూర సురేందర్‌రెడ్డి,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గోన్నారు.

## ఈ నెల 7 న భూపాలపల్లిలో మంత్రుల పర్యటన

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈ నెల 7వ తేదీన రాష్ట్ర మంత్రుల పర్యటన ఉంటుందని, జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొననున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభాస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ నిర్వహణకు స్టేజి, ప్రజలు కూర్చోడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్టేజి ఏర్పాట్లును ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించి, పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని సూచించారు. సభకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్‌బి, మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజా ప్రభుత్వంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుదవారం రోజు భూపాలపల్లి కలెక్టరేట్ లో గ్రూప్4 కు ఎంపికైన అభ్యర్థులకు పెద్దపల్లి సభలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టిందని తెలిపారు. మన జిల్లా నుండి ఎంపికైన 101 మంది గ్రూప్ 4 అభ్యర్థులను పెద్దపల్లిలో నియామకపు పత్రాలు తీసుకోవడానికి వెళ్లేందుకు మూడు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో ఇప్పటివరకు 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆయన వివరించారు. 10 వేల ఉపాధ్యాయ పోస్టులు, 7,900 వైద్య సిబ్బంది పోస్టులను భర్తీచేసినట్లు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/చిట్యాల:** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతు బిజెపి నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషేధం రెడ్డి, రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ హాజరై మాట్లాడుతు హామీలను అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గారడి విద్యలతో దాటిస్తుందని మండిపడ్డారు. ప్రజల ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టి హామీలను నెరవేర్చే దాకా ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా మండల ,నాయకులు మోరే రవీందర్ రెడ్డి, చెవ్వ శేషగిరి గుర్రం నాగరాజు, తీగల జగ్గయ్య, గుండ సురేష్, చెక్క నరసయ్య, సయ్యద్ గాలిఫ్ మైదామ్ శ్రీకాంత్,గోపగని స్వామి, దుగ్యాల రామచందర్, మాచర్ల రఘు, సదా సదానందం, సారంగాపని పెరుమండ్ల రాజు, గుండ మని కుమార్, ర్యాకం శ్రావణ్, అశోక్ చారి, వివేక్, మార్త అశోక్, అనుపమ మహేష్, బుర్రి తిరుపతి, ఎల్లైటి వెంకన్న, నల్ల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య నైతిక విలువలు ఉన్న రాజకీయ నాయకుడు

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి తమిలనాడు గవర్నర్ కొనజేటి రోశయ్య నైతికవిలువలు ఉన్న రాజకీయ నాయకుడని అయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని తెలంగాణ బిసి ,రవాణశాఖమంత్రి పొన్నం ప్రభకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోమున్సిపల్ కాంప్లెక్స్‌లోఅర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఏర్పటు చేసిన రోశయ్య మూడవ వర్ధంతి సభకు అయన పాల్గోన్ని అయన చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిసాలు మౌనం పాటించారు . ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో 17 పర్యాయాలు అర్థిక శాక మంత్రిగా శాసన సభలో బడ్జెట్ ప్రవేశపెట్టి అందరి మన్నలు పొందిన నాయకుడని అన్నారు. రోశయ్యకు హుస్నాబాద్కు విడదీయరాని సంబందాలు ఉన్నయని అయన విగ్రహం ఏర్పటుకు కృషి చెస్తామని అన్నారు. ఈ సందర్బంగాసిపి ఐ నాయకులు పలు సంఘాలు రోశయ్యకు ఘనివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం చైర్మెన్ శివయ్య, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరపతిరెడ్డి, వైస్ చైర్మెన్ బంక చందు,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మ, అర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తనుకు అంజనేయులు,అర్యసంఘం నాయకులు శ్రీనివాస్, తదితరులుల పాల్గోన్నారు.

## సిరి పిల్లల ఆసుపత్రితో అరుదైన చికిత్స..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని సిరి పిల్లల ఆసుపత్రి వైద్యుల బృందం ఓ శిశువుకు అరుదైన చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. నెలలు నిండని శిశువుకు డుయోడెనాల్ ఆట్రేసియా అనే పిడియాట్రిక్ సర్జరీని మంగళవారం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విక్రమ్,డాక్టర్ సాయిరాం,డాక్టర్ రమేష్‌నాయక్‌లు మాట్లాడుతూ నెలలు నిండని చిన్నారి బరువు కేవలం 1.4కిలోలే అని,అత్యంత సంక్లిష్టమైన శాస్త్ర చికిత్సను విజయవంతంగా చేశామని తెలిపారు. 31వారాలు తల్లి గర్బంలో ఉండి నెలలు నిండక కేవలం 1.4కిలోల బరువుతో పుట్టే పిల్లలకు సర్జరీ చేయడం చాలా కష్టమని,కానీ తమ వైద్య బృందం శ్రమించి సర్జరీ నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్రాన్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## తడిసి ముద్దయిన ధాన్యం



**ప్రజాపక్షం/మల్హర్:** మండలంలోని కొయ్యూర్ లో బుధవారం సాయంత్రం సుమారు ఆరగంట పాటు భారీ వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రంలో పోసిన వరి ధాన్యం తడిసి పోయింది. వరి ధాన్యం కుప్పల చుట్టూ వరద నీరు వచ్చి చేరడంతో రైతులు నీటిని బయటకు పంపించారు. అలాగే వర్షానికి వరి ధాన్యం తడవకుండ కుప్పల పై టార్పలిన్ కవర్లు కప్పారు. ఇప్పటికే కాంటాలు సక్రమంగా కాక తంటాలు పడుతుంటే కురిసిన ఆకాల వర్షం వల్ల వడ్లు మ్యాచర్ రాక కాంటాలు మరింత ఆలస్యం ఆయ్యే అవకాశం ఉందని, రైతులు తెలుపుతున్నారు. స్థానిక అధికారుల పర్యవేక్షణ లేక కాంటాలు పోసి రోజుల గడుస్తున్న కాంటాల నిర్వహణకు టోకెన్లు ఇవ్వడం లేదని రైతులు తెలుపుతున్నారు.

## సిఐని కలిసిన డిఎస్పి నాయకులు

**ప్రజాపక్షం/చిట్యాల:** స్థానిక సీఐ దగ్గు మలేష్ యాదవ్ ను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, చిట్యాల మండల కమిటీ అధ్యక్షుడు పర్లపల్లి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సిఐ గదిలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి, డిఎస్పి పార్టీ జిల్లా కోశాధికారి శిలపాక నాగరాజు మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫ్రండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రజలకు అలవర్తు వృత్తి పట్ల బాధ్యతగా ప్రజా సమస్యల పట్ల పరిష్కార దిశగా స్పందిస్తూ ముందు సాగుతున్నరని డీఎస్పీ నాయకులు కొనియాడారు. యువత పెడదారి పట్టకుండా పోలీసులు బాధ్యతగా చర్యలు చేపట్టాలని సిఐని కోరారు. నాయకుల అశోక్ ఉన్నారు.

## కాస్‌మేట్ కుటుంబానికి మిత్ర బృందం చేయూత

**ప్రజాపక్షం/చిట్యాల:** 1994–95 పదవ తరగతి చిట్యాల హైస్కూల్లో చదువుకున్న కాస్‌మేట్స్ వారి మిత్రుడైన రేగొండ మండలంలోని రేపాక గ్రామానికి చెందిన పొన్నగంటి చేరాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రేపాక గ్రామంలో మృతుడి కుటుంబానికి మిత్ర బృందం అందరు కలిసి పరామర్శించి ఆత్మీయత అందజేశారు క్లాస్మేట్స్ అప్పటి ప్రధానోపాధ్యాయులు మాజీ ఎంఈఓ పగడాల ఐలయ్య చేతుల మీదుగా అందరూ కలిసి 40 వేల రూపాయలు ఆ కుటుంబానికి తోసిన సాయంగా అందజేశారు. చదువుకున్న క్లాస్ మెంట్స్ అంటే ఇలానే ఉండాలని గ్రామస్తులు అభినందించారు. ఎస్ఎస్సి మిత్ర బృందం అధ్యక్షుడు తోటకూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి క్యాతం రాజేందర్, కోశాధికారి బుర్ర తిరుపతి, ప్రచార కార్యదర్శి మండల సత్యం, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మిత్ర బృందం సభ్యులు గుర్రం చందు, గుర్రపు తిరుపతి, చిలుకల సదానందం, ముత్యాల సాంబయ్య, పొనగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/పాపన్నపేట:** రాష్ట్ర స్థాయి మహిళా విభాగం కబడ్డీ పోటీలకు పాపన్నపేట విద్యార్థులు అశ్రీక, సభానుల్తానా ఎంపికైనట్టు పాపన్నపేట పిడి రమేష్ వెల్లడించారు. మాచారంలో ఈనెల నాలుగున నిర్వహించిన పోటీలలో వీరు గెలుపొందింది. ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో వీరు పాల్గొననున్నట్లు ఆయన వివరించారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాదులూరి సంగమేశ్వర్ గౌడ్

**ప్రజాపక్షం/టేక్మాల్:** టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా వరుసగా రెండవసారి కుసంగి గ్రామానికి చెందిన సంగమేశ్వర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల యువజన కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా సంగమేశ్వర్ గౌడ్ ఘన విజయం సాధించారు.ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రివర్యులు శ్రీ దామోదర రాజనరసింహ కి, యువ నాయకురాలు త్రిష దామోదరకి, మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల సీనియర్ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తాం



**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం రోడ్డు ప్రమాదాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ రాజ్ శేఖర్ రెడ్డి అన్నారు. కొల్చారం పోలీస్ స్టేషన్ ను బుధవారం సీఐ రాజ్ శేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రాజ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి 765 డి పైన తరచుగా జరిగే ప్రమాదా ప్రాంతాలైన కిష్టాపూర్, కొల్చారం, లోతు వాగు ప్రాంతాలను రోడ్డు భద్రతా వారితో పరిశీలించడం జరుగుతుందని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరును పరిశీలిస్తామని అన్నారు. ఆయన వెంట ఎస్సై మహమ్మద్ గౌస్, ఏఎస్ఐ తారా సింగ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపకుల స్థల పరిశీలన



**ప్రజాపక్షం/సదాశివపేట :** బుధవారం నాదు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠకు ఆమోదించిన స్థల పరిశీలనకు స్థానిక మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ కమీషనర్ ఉమా చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ పద్మశాల కులబాంధవులు, సీల్వర్, రవి, మధునాల నర్సింలు గుజ్జరి అంజనేయులు రాజు , పని కృష్ణ సత్యనారాయణగౌడ్, కృష్ణ, అందరూ కలిసి బస్టాండ్ ముందు స్థూపం ప్రక్కన ఏర్పాటు చేయుటకు ఆమోదించిన స్థలాన్ని పరిశీలించారు.

## హరీష్‌రావుపై తప్పుడు కేసులకు భయపడేది లేదు



**ప్రజాపక్షం/గజ్వేల్:** మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు కేసులకు భయపడేది లేదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియోద్దీన్ లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ చరిత్ర ప్రజలకు తెలిసిందేనని, ఆయితే గతంలోనే ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్ తన దరఖాస్తును ఉపసంహరించుకున్నట్లు గుర్తు చేశారు. ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై నిలదీస్తున్నందునే సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా మాజీ మంత్రి హరీష్ రావు పై కేసు నమోదు చేయించినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఉద్యోగాలు ఇవ్వగా తన ఘనతగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన కోకో కోలా కంపెనీకి అనుమతి కెసిఆర్ ప్రభుత్వం ఇవ్వగా, కాళేశ్వరం నీటిని ఆ కంపెనీకి ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా పాలన పేరుతో సంబరాలు నిర్వహించడం సిగ్గుచేటని, అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ సర్కార్ కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయని రేవంత్ రెడ్డి వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని, అంతేగాకుండా ఒంటెద్దు పోకడలతో ముందుకెళ్తున్న ఆయనపై తోటి మంత్రులే ఆగ్రహంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ ను రాష్ట్ర ప్రజలు మర్చిపోరని, తిరిగి ఆయన ప్రభుత్వాన్ని సకలజనులు కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, కౌన్సిలర్ బొగ్గుల చందు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కనకయ్య, ఉమర్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, హైమద్, చారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి గురించి మాట్లాడితే విమర్శలా ?



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట్ మండల కేంద్రం లో నిన్నటి రోజు కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకు ల పైన చేసిన విమర్శలకు ప్రతిగటిస్తూ నిజాంపేట్ మం దల కేంద్రంలో బుధ వారం రోజున బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న 6 గ్యారంటీలు అమలు చేయ దంలో విఫలం అయిందని బీజేపీ ఆధ్వర్యంలో ఛార్జ్ షీట్ విడుదల చేసి రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. దీనికి ఏద్దేవా చేస్తూ గుమ్మడికాయల దొంగలు అంటే భుజాలు తడుముకు న్నట్టు మేము అభివృద్ధి గురించి మాట్లాడితే వాళ్ళు బీజే పీ జిల్లా అధ్యక్షులులని, పంజా విజయ్ కుమార్ ని బీజే పీ కార్యకర్తలు లని విమర్శించడం సరికాదు బీజేపీ ని విమర్శించే స్థాయి కాంగ్రెస్ వాళ్ళకి లేదని 6 గ్యారంటీ లు పూర్తిగా అమలు చేసారా, పెన్షన్ పెంపు, రైతులందరికి రుణమాఫీ, రైతు భరోసా చర్చించే దమ్ము గంటకో మాట పూటకో కండువా వారు వస్తారా,అధికారం లో ఉన్న పార్టీ కి వాళ్ళు వస్తారా, బిఆర్ ఎస్ లోకి మారుతామని హరీష్ రావు గారి కాళ్ళు మొక్కినోళ్లు వస్తారా, రౌడీలుగా పోలీస్ స్టేషన్ లో ఫోటోలు ఉన్న వాళ్ళు వస్తారా అని డిమాండ్ చేసారు. ఇకనైయినా మాట్లాడే పద్ధతి మార్చుకోవాలని మాకు మీకంటే ఎక్కువ మాట్లాడవచ్చు అని కానీ మాకు సభ్యత ఉందని అల మాట్లాడలేమని, లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటుందని పత్రిక ముఖంగా కాంగ్రెస్ నాయకులని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్, ఉపాధ్యక్షులు బుర్ర సంతోష్ గౌడ్, పప్పుల సిద్దారంరెడ్డి, చల్మెటి నరేందర్, ప్రణయ్ కుమార్, ఎస్టి మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్, సంజీవ్, జాల పోచయ్య, కొమ్మట అమర్, స్వామి,ఎల్లం, ఉడెవు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల సంఖ్యను పెంచే విధంగా అన్ని రకాల గ్రంథాలను అందుబాటులో ఉంచుతాం

**మన తెలంగాణ/కొల్చారం:** గ్రంథాలయ సంస్థ చైర్పన్ చిలుముల సుహాసిని రెడ్డి కొల్చారం మండల కేంద్రం లోని గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయం లో పాఠకుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలను గ్రంథాలయ సిబ్బందిని అక్కడున్న పాఠకులను అడగ డంతో గ్రంథాలయంలో తెలుగు దినపత్రికలు మాత్రమే ఉంటున్నాయని వీటితోపాటు ఆంగ్ల దినపత్రిక కూడా గ్రంథాలయం కు వచ్చే విధంగా చూడాలని అంతేకాక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కొరకు పలు పోటీ పరీక్షల గ్రంథాలు అందుబాటులో ఉంచే విధంగా చూడాలని పలు పాఠ్యాంశాలకు సంబంధించి న కఠినమైన పదాల అర్థాలు తెలుసుకోవడానికి నిఘంటువు లను ఉండేవిధంగా చూడాలని గ్రంథాలయ చైర్మన్ సంస్థ సుహాసిని రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం లో అన్ని రకాల వసతులు ఉన్నాయని పాఠకుల సంఖ్య పెరిగే విధంగా అన్ని రకాల గ్రంథాలను అందుబాటులో ఉంచుతామని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కొరకు పోటీ పరీక్షలకు సంబంధించిన గ్రంథాలతో పాటు ఆంగ్ల దినపత్రికను కూడా అందుబాటులో ఉంచే విధంగా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, చింతల బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్) పరీక్ష నిర్వహణ



**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేట మండలం లోని కేంద్ర ప్రభుత్వం నిర్వహించే న్యాస్ ( పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్) పరీక్షను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సిద్దాపూర్ కాలనీ (ఉర్దూ మీడియం) ప్రభుత్వ ప్రాథమిక ఎయిడెడ్ (పద్మనాభ) పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్ కాకతీయ ఉన్నత పాఠశాలలో 3,6,9 తరగతులకు చెందిన 100 మంది విద్యార్థులకు గాను 85 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారని , ఈ పరీక్షను నిర్వహించడానికి ప్రతి సెంటర్‌కు అబ్జర్వర్ ఫీల్డ్ ఇన్విజిలేటర్, లు రావడం జరిగిందని, వీరితో పాటుగా ఆయా పాఠశాలల హెచ్ ఎంలు , సీఆర్పీలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నాచగిరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా బుధవారం ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రంలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే లోక కళ్యాణార్థమై క్షేత్రంలో సుదర్శన మహా హోమాన్ని నిర్వహించినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా పాలకులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా దేవాదాయశాఖ ఆదేశాల మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హాజరైన భక్తులకు స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆమె వివరించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు. మండల సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్ తో కలిసి బుధవారం గూడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు.బాలికల విద్యాలయంలో విద్యార్థులకు ఏ ఏ సమస్యలు ఉన్నాయో ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రిన్సిపాల్ కు సూచించారు. విద్యార్థులకు అరకొర వసతులు కల్పించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఆయన సూచించారు. మీకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన గాని వెంటనే మాదృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్, నర్సింహాచారి, ప్రహ్లాద చారి బద్దు నాయక్, పాండ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావంతో అంతా సంతృప్తి

**ప్రజాపక్షం/కొల్చారం:** ఆధ్యాత్మిక భావంతో అంతా సంతృప్తి కలుగుతుందని ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని మెదక్ జిల్లా రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొల్చారం శివాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసే షెడ్డు నిర్మాణం స్థలాన్ని మాధవానంద సరస్వతి స్వామి పరిశీలించారు. ప్రతి ఒక్కరు భక్తి భావంతో గుడికి వెళ్లాలని గుడికి వెళ్ళినప్పుడు భగవంతుని దర్శించుకుంటే ఎంతో మనశ్శాంతి కలుగుతుందని అన్నారు. యువతలో భక్తి భావం పెంపొందేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రకాష్ పంతులు, జూలకంటి సంగమేశ్వర్, (కండక్టర్) జూలకంటి నాగేందర్, కరెంటు రాజా గౌడ్, కమ్మరి దశరథం, రాజిరెడ్డి, బొజ్జ వీరేశం, బొజ్జ వెంకటరమణ, రాగిగొండ అశోక్, ఆనంద్, ఆకుల సిద్దిరాములు, చింతల రామానుజం, పెద్దాపురం అశోక్, తదితర భక్త బృందం స్వామి శిష్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ రాంరెడ్డి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలను రెవెన్యూ డివిజనల్ అధికారి రాంరెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని ,విద్యార్థులకు అందిస్తున్న భోజన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండ నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల ఆహారం అందించే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహం అధికారులకు సూచించారు. ఆర్డీఓ వెంట వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బిక్షపతి తహసీల్దార్, రవీందర్, ఎంఈఓ ఎం బస్వరాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వసంత తదతరులున్నారు.

# హామీలు అమలు చేసేది కాంగ్రెస్ ఒక్కటే

### కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటిఎం
### త్వరలో జనగామలో ప్రజాపాలన సభ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** హామీలు అమలు చేసే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే. ఏడాదిలోనే ఆరు గ్యారెంటీల్లో అనేకం అమలు చేశాం, గతంలో ఎన్నడు లేని విధంగా రుణమాఫీ, నిరుద్యోగులు 54 వేల మందికి ఉద్యోగాలు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ వంటివి అనేకం అమలు చేశామని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జనగామలోని కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణ ప్రజల్ని దోచుకొని దాచిపెట్టుకున్న సొమ్ము తప్పక కక్కిస్తారని, వారిని జైళ్లలో పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు పిచ్చికుక్కలాగా మొరుగుతున్నారని, వారి మాటల్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బిఆర్ఎస్, బిజెపిల తీరును గమణించాలని, ప్రజాపాలనకు మద్దతు తెలపాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అన్ని జిల్లాల్లో పర్యటించడం జరుగుతుందని, జనగామ జిల్లాలోనూ మంత్రులను పిలిచి సభ నిర్వయిస్తామన్నారు. ఎజంప్పుడు, ఎక్కడ అనేది త్వరలోనే చెబుతామన్నారు. కేంద్రం నుండి ఒక్కటి తీసుకురాని కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఛార్జీషీట్స్ అంటు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎనిమిది మంది ఎంఎల్‌ఎలు, ఎనిమిది మంది ఎంపిలను ఇస్తే కేంద్రం నుండి ఏం తెచ్చారని ప్రశ్నించారు. ఈ విలేకర్ల సమావేశంలో టిపిసిసి సభ్యుల చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శివరాజ్ యాదవ్, డాక్టర్ రాజమౌళి, బడికె ఇందిర, డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, వంగాల కళ్యాణి, బుచ్చిరెడ్డి, బాల్‌రెడ్డి, బొట్ల నర్సింగరావు, వంగాల మల్లారెడ్డి, శివరాత్రి కుమార్ పలువురు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో వైద్యం పొందుతున్న బాధితుడికి ఎల్‌ఓసి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న జనగామ పట్టణంలోని బాణాపురంకు చెందిన రవి అనే బాధితుడికి రెండు లక్షల యాభై వేల ఎల్‌ఓసిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అందజేశారు. రవి గత కొన్ని రోజులుగా ఆనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌లో చేరాడు. కాగా ప్రభుత్వం నుండి 2లక్షల 50వేలో ఎల్‌ఓసి రాగా బుధవారం కొమ్మూరి ప్రతాస్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా అవసరార్ధులకు వైద్య సహాయం చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ముందుందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంచడంతో పాటు ఆనారోగ్యంతో బాధపడే వారికి ఎల్‌ఓసిలు ఇచ్చి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.

## కెజిబివిని తనిఖీ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎం రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని ఆ యన పరిశీలించారు. అనంతరం 10వతరగతి విద్యార్థులను ఉద్దేశించి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విధంగా చదువు కోవాలనిసూచించారు. తనిఖీల్లో జీసీడీఓ గౌసియా బేగం, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, సీఆర్‌పీశ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో గుర్తింపు, గౌరవానికి చదువే మార్గదర్శకం


### కస్తూరిబా, మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** సమాజంలో గుర్తింపు, గౌరవానికి చదువే మార్గదర్శకం అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని కేజిబివి, మోడల్ స్కూల్‌ను అకస్మికంతా తనిఖీ చేశారు. పాఠశాల వంటగదిని పరిశీలించి పరిశుభ్రతా చర్యలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. వంట సరుల్ని పర్యవేక్షించారు. కుళ్లిన కూరగాయాలను ఎట్టి పరిస్థితిలోనూ ఉపయోగించరాదని, విద్యార్థులకు నాణ్యమైన, శుచికరమైన ఆహారాన్ని అందించాలని, పాఠశాల సరిసరాలు, మరుగుదొడ్లు, మూత్ర శాలలు పరిశీలించి ఎప్పటికి అప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వయించారు. చదువులు సాగుతున్నాయా..ప్రణాళికలు అనుసరిస్తున్నారా..శ్రద్ధతో చదువుతున్నారా అని అడిగి తెలుసుకున్నాడు. గణితం, హిందీపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులు మరింత పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10వ తరగతిలో నూటికి నూరు శాతం మార్కులు వచ్చే విధంగా చదవాలన్నారు. అనంతరం మండలంలోని నమిలిగొండ గ్రామ పంచాయితీ పరిధిలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ధాన్యం తేమ, ఆరబోసిన ధాన్యం కుప్పలు, కొనుగోళ్ల రిజిస్టేషన్‌ను పరిశీలించారు. దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలించాలని, ఓపిఎంఎస్‌లో కొనుగోళ్ల వివరాలు ఎప్పటికి అప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీష్ పాల్గొన్నారు.

## 7న రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** ఈనెల 7న రాష్ట్రవ్యాప్తంగా ఆటోలను బంద్ చేయడం జరుగుతుందని జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ అన్నారు. బుధవారం ఆటోయూనియన్ల జేఏసీ, నాన్ పొలిటికల్ తెలంగాణ ఆటో యూనియన్ల జేఏసీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు బాల్దె శ్రీశైలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుమార్ హాజరై బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా గిరాకి లేక అప్పులు పెరిగి ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కావున ఈనెల 7న స్వచ్ఛందంగా ఆటోలు బంద్ చేయాలని కోరారు. కావున ప్రయాణికులు, ప్రజలు సహకరించాలన్నారు.అడ్డూరి శ్రీనివాస్, మచ్చ శ్రీనివాస్, నోముల శ్రీనివాస్, పెరబోయిన మధు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## గ్రూప్—4 అభ్యర్థుల తరలింపు



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా నుండి గ్రూప్4కు ఎంపికైన (121) మంది జూనియర్ అసిస్టెంట్‌లకు పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో యువ వికాసం పథకంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాలను అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా నుండి పెద్దపల్లికి వెళ్లేందుకు వారికి 3 బస్సులను ఏర్పాటు చేసి ఈ బస్సులను ఏవో మన్సూర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ జెండా ఊపి పంపించడం జరిగింది.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి-సిపిఎం




**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని తమ్మడపల్లి జీ గ్రామంలో కలుషితం అవుతున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం పార్టీ గ్రామ కమిటి ఆధ్వర్యంలో బుధవారం పంచాయితి కార్యదర్శి హరీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్‌లు మాట్లాడుతూ గ్రామంలో 8, 9వ వార్డులలో పైప్‌లైన్ల లీకేజీల వల్ల నెల రోజుల నుండి ప్రజలు కలుషిత నీరు తాగుతున్నా పట్టించుకునే నాథుడు లేదన్నారు. గ్రామంలోని 1వ వార్డులో విద్యుత్ లైట్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవోలు గ్రామంలోని అన్ని వార్డులను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ ఆద్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల పెదరాములు, చిలివేరి మల్లేష్, వేల్పుల చిన్నరాములు, నక్క యాకయ్య, నక్క బిక్షపతి, నక్క రామ్మల్లు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ స్థలంలోనే సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి

### అధికారులకు వినతిపత్రం అందజేత



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని మండల ఎంపీడీవో లక్ష్మి నారాయణ, తహశీల్దార్ మహిపాల్‌రెడ్డిలకు అఖిలపక్ష నాయకులు బుధవారం వినతిపత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలన్నారు. అందుకు సానుకూలంగా స్పందించి అధికారులు బస్టాండ్ స్థలంలోనే సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారపు రమేష్, సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, దేవరుప్పుల పీఏసీఎస్ డైరక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింహా, పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడిచినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని బీజేపి రాష్ట్ర నాయకుడు ఎల్ రాం మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో బీజేపి రాష్ట్ర కమిటి పిలుపుమేరకు బుధవారం కాంగ్రెస్ పాలనపై చార్జ్‌షీట్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ సమావేశంలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, మండల అధ్యక్షుడు దుంపల సంపత్, నాయకులు కమ్మగాని శ్రీకాంత్, వేల్పుల దేవరాజ్, శ్రీమాన్, కోటేశ్వర్, సోమేశ్వర్, పబ్బా సంతోష్, వాణి, నిరంజన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఏటూరునాగారం బస్ డిపో ఏర్పాటుకు కృషి

### సీతక్కకు రుణపడి ఉంటాం
### జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ మెంబర్ నరేందర్



**ప్రజాపక్షం/మంగపేటః** ఏటూ రు నాగారం నూతన బస్సు డిపో ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరించి ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, మండలాల సుదూరు మారుమూల గ్రామాల్లో చిరస్థాయి సంతోషాన్ని నింపిన మంత్రి సీతక్కకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్‌కు జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ మెంబర్ మురుకుట్ల నరేందర్ ధన్యవాదాలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూస్తున్న బస్సు డిపో మంజూరును ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ అతి తక్కువ కాలంలో నెరవేర్చడం మంత్రి సీతక్క గొప్పతనానికి చిత్రశుద్ధికి నిదర్శనమని పరిసర ప్రాంత ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే సంతోషమని అన్నారు. బస్సు డిపో వలన మారుమూల ప్రాంతాల ప్రజలకు రవాణా మార్గం సులభతరంగా ఉంటుందని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

# స్పోర్ట్స్ హాస్టళ్లు పునరుద్ధరణకు చర్యలు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అనుసందానంగా ప్రజా కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నారని స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి అంబేద్కర్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో మంగళవారం ఆర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పోర్స్ ఆథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి టీజీఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హాజరయ్యారు. ఈ సందర్బంగా స్పోర్స్ట ఆథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం తో ముందుకెళ్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. యువతకు నిరుద్యోగులకు 50 వేలు పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత భారతదేశంలోని ఈ రాష్ట్రానికి తప్ప ఎక్కడా లేదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలో స్పోర్ట్స్ అనేదీ లేకుండా గత పాలకులు చేశారన్నారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్పోర్ట్స్ స్కూల్ లను తీసుకురాబోతున్నామని స్పోర్స్ ఆకాడమీలను పెంచుతున్నామన్నారు. స్పోర్ట్స్ హాస్టల్లో కూడా పునరుద్దరణ చర్యలు చేపడుతున్నామన్నారు. టీజిఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ పాడి పంట ల్లాగనే ప్రభుత్వ పథకాలు ఇంటింటికి వస్తున్నందున ప్రతి ఇంట ప్రజాపాలన విజయోత్సవాలు ఒక పండుగలా జరుపుకోవాలన్నారు. మహిళ ఆర్థికంగా ఎదితినే ఇల్లు ,ఊరు ,దేశం బాగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఇచ్చే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందనానరు. ప్రభుత్వం పై చెప్పుడు మాటలు వినవద్దన్నారు. మహిళా సంఘాలకు తోడ్పాడు నందించే విదంగా ప్రభుత్వం పథకాలను రూపొందించిదన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయాలనే సంకల్పం రాష్ట్ర ప్రభుత్వానిది అందుకు అనుగుణంగా మహిళలు సొంతంగా వ్యాపార యూనిట్స్ లను నెలకొల్పి అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మహిళలుముందుకు వచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం కింద యూనిట్స్ నెలకొల్పి ఉపాది పొందాలన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆద్వర్యంలో మహిళా శక్తి గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ తోడ్పాటు అందించాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా సహకరించాలని పట్టణంలో పచ్చదనం అభివృద్ధి పరచడంలో ప్రజలు తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 8 గ్రూపులకు రెండు కోట్ల రూపాయలను 24 మంది వీది వ్యాపారులకు ఐదు లక్షల రూపాయాల చెక్కులను అందించారు. ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రంలో భాగంగా మున్సిపల్ కార్మికులను సన్మానించారు. మహిళా శక్తి సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ చైర్ పర్సన్, విజయలక్ష్మి , మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, చౌహాన్ వార్డు కౌన్సిలర్లు మహిళా శక్తి సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

**ప్రజాపక్షం/దుబ్బాక:** రాష్ట్రంలో షెడ్యూల్ కులాల (ఎస్సీ)వర్గీకరణ అమలు చేసి మాదిగలను న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్దిని రాజమల్లయ్య మాదిగ అన్నారు. బుధవారం ఎస్సీ వర్గీకరణపై సిఫార్సులు చేసేందుకు ఏక సభ్య కమిషన్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమిమ్ అఖ్తర్ సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగలకు ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందడం లేదని, మాదిగలు ఆర్థిక, రాజకీయంగా చాలా వెనుకబడి పోయారని ఆయన కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఎస్సీలకు సమన్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొంబాయి వెంకన్న, లింగాల కృష్ణ, బోడ ప్రశాంత్, దానియేలు తదితరులు ఉన్నారు.

## తహషీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు వినతి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** ప్రజల మధ్య ఉండవలసిన తహశీల్దార్ కార్యలయంను ఎక్కడో కిషన్‌నగర్‌లో ఏర్పటు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటివల కాళి చేయబడ్డ మున్సిపల్ భవనంలోకి మార్చి ప్రజలకు అందుబాటులోకి తెలవాలని సిపి ఐ నాయకుల గడిపె మల్లేశ్ నాయకులతో కలసి మంత్రి పొన్నం ప్రభకర్‌కు, సిపి ఐ నాయకుడు చాడ వెంకటరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలో ఉండవలసిన రెవెన్యూ కార్యాలయం పట్టణానికి 5 కిలో మీటర్లు దూరంలో గత ప్రభుత్వ ం సమీకృత భవనంలోకి మార్చడ వల్ల ప్రజలు రెవెన్యూకు సందించిన సర్టిఫికట్‌లు, రిజిష్ట్రేషన్ సంబంధించినపత్రాలు,విద్యార్థుల,వికలాంగులు వృద్దులు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైన ప్రజల బాధలను దృష్టిలో పెట్టుకుని వెంటనే పట్టణానికి మార్చలని అయన మంత్రిని కొరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుల సంజీవరెడ్డి. మల్లారెడి లు పాల్గోన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వినతులు స్వీకరించిన ఏక సభ్య కమిషన్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మేన్ జస్టిస్ డాక్టర్ సమీమ్, అక్తర్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ కుల సంఘాల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఏక సభ్య కమీషన్ చైర్మన్‌కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్లో ని సమావేశ మందిరంలో వివిధ కుల సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల నుండి ఏక సభ్య కమీషన్ చైర్మన్ వినతులు స్వీకరించారు. ఎస్సీ వర్గీకరణకు సంబందించి న్యాయపరమైన అంశాలు ,సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అద్యయనం చేయడం కోసం కమీషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. సమాజంలోని అన్ని ఎస్సీ వర్గాల అభిప్రాయాలు పరిశీలించి తగిన నివేదిక సిద్దం చేస్తామన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభిప్రాయాలు పరిశీలించి తగిన నివేదిక సిద్దం చేస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై తమ తమ వినతులను కమీషన్‌కు అందించారు. వర్గీకరణ విషయంలో నిర్ణయాలు సమర్థవంతంగా తీసుకుంటే ఎస్సీ వర్గాలకు మరింత సంక్షేమం చేకూరుతుందని హాజరైన వివిధ సంఘాలు నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం కంది మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీ ని సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీదర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబందిత అధికారులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధుకి కరీంనగర్ జిల్లా మత్స్యకారుల ఆహ్వానం



**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రసిద్ది చెందిన పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న దర్శనం చేసుకోవాలని మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలు ఆహ్వానించారు . బుదవారం చిట్కుల్లోని క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మత్స్యకార సంఘం ముఖ్య నేతలు నీలం మధుతో మర్యాదపూర్వకంగా సమావేశమై పలు విషయాలపై కులంకుషంగా చర్చించారు. నీలం మధును ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులతో పాటు బీసీ సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం నీలం మధు చేస్తున్నకృషిని కొనియడారు, బీసీ కులగణనలో ముదిరాజ్ కులస్తులకు రాజకీయంగా న్యాయం జరిగేలా చూడాలని నీలం మధుని కోరారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న నీలం మధు భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కొండగట్టు అంజన్న దర్శనం చేసుకుంటే ఆ స్వామి ఆశీస్సులతో రాజకీయంగా ఆశించిన ఫలితాలుంటాయని ,గతంలో మీరు స్వామి వారిని దర్శనం చేసుకున్న సరే మా కోరిక మేరకు ఒక సారి స్వామి వారిని దర్శనం చేసుకోవాలని కోరారు. తన మీద అభిమానంతో తనను దేవాలయ దర్శనానికి ఆహ్వానించడ సంతోషంగా ఉందని,ఆ దేవున్ని దర్శించుకునే బాగ్యం మీ ద్వారా మరోసారి కలుగుతుందని అతి త్వరలో కొండగట్టు అంజన్న దైవ దర్శనానికి వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ జడ్పీటీసీ గుర్రాల మల్లేష్, రాష్ట్ర యువత అద్యక్షులు పండుగ బాలు , మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మ రవెని తిరుపతి కరీంనగర్ ,ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ చైర్మన్ పొలు లక్ష్మ ణ్, కరీంనగర్, జిల్లా అద్యక్షులు కోలకాలి నర్సయ్య , కరీంనగర్ మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్ బసవిని శ్రీను, రాష్ట్ర యువత ఉపాద్యక్షులు సురేష్, రమేష్, కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పండుగ నాగరాజు కరీంనగర్ జిల్లా అద్యయనం వేదిక బండారి,భూమేష్ ,జగిత్యాల జిల్లా అద్యక్షులు నీలం పెద్దలు, సిరిసిల్ల జిల్లా యువత అద్యక్షులు ప్రశాంత్ రాజు ,జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా?



**ప్రజాపక్షం/హత్నూరః** ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా నాయకుడు హరీష్‌రావు పై అక్రమ కేసులు పెట్టడంపై భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అద్యక్షులు శివశంకరావు తీవ్రంగా ఖండించారు. హత్నూర మండలం దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమైఖ్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించి వందల కేసులు పెట్టిన తెలంగాణ కోసం పోరాడిన నాయకుడు హరీష్‌రావు అని కొనియాడారు. అలాంటి నాయకుని పై అక్రమ కేసులు పెట్టడం పై విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో లాఠీలకు, తూటాలకు , ఎదురొడ్డి నిలిచిన పోరాట సింహం ఒక హరీష్‌రావు పై కేసులు పెడితే ఉపేక్షించేది లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాదన కోసం ఉద్యమాలు చేపడుతూ ప్రత్యేక రాష్ట్రం సాదించిన ప్రజా క్షేతంలో ప్రశ్నిస్తే అక్రమంగా హరీష్‌రావు పై పెట్టిన కేసులను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణలో ఎగవేతల ప్రభుత్వం నడుస్తుందని కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు తొందరలోనే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లోల ,నగేష్, మన్నె, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి సమావేశం



**ప్రజాపక్షం/హత్నూరః** తెలంగాణ రాష్ట్ర జన హక్కుల పోరాట స మితి మెదక్ జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ కోరారు. హత్నూర మండలంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల డిసెంబర్ 6 వ తేది న మద్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రమైన కౌడిపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌడ్ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అద్యక్షులు ఎల్లుకట్టే విజయ్ కుమాట్ గౌడ్ హాజరవుతున్నారని జిల్లాలోని గౌడ సంఘం సభ్యులు కులస్తులు అందరూ హాజరై పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** సైబర్ జాగ్రత్త దివాస్ సందర్భంగా బుదవారం స్థానిక జూనియర్ కాలేజిలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్ ప్రాడ్స్ గురించి ఎస్.ఐ కాశీనాథ్ వివరించారు. సైబర్ ప్రాడ్ జరిగినప్పుడు ఏ విధంగా దాని ప్రీవెంట్ చేయాలని నిర్మూలించాడానికి ఏ విధంగాపాలో అవ్వాలని చెప్పారు. సైబర్ ప్రాడ్ నివారణకోసం 1930 నెంబర్ వాడాలని ఎస్పీఆర్పీ పోర్టల్ వాడాలని సూచించారు. ఈ మద్యకాలంలో జరుగుతున్న డిజిటల్ ఆరెస్ట్ గురించి కూడా కులంకుశగా వివరించార. గుర్తు తెలియన కాల్స్ వచ్చినా ,గుర్తు తెలియని లింక్స్ వచ్చిన ఏలాంటి ఏపికే పైల్స్ మీమీ వాట్సాప్ గ్రూప్ వచ్చినప్పుడు వాటిని క్లిక్ చేయకుండా ఉండాల్సిందిగా కోరారు. ఒక వేళ క్లిక్ చేస్తే మీ పోన్లో ఏవ్ అయినటువంటి మీ బ్యాంకు ఖాత వివరాలు ,ఆదార్ కార్డు వివరాలు, దొంగలించి అకౌంట్ లోని నగదును ఖాళీ చేసే అవకాశం ఉందన్నారు. టౌన్ ఎస్ఐ కాశీనాథ్ ఎస్సలు , శ్రీనివాస్‌రెడ్డి, గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, డి వెంకటేశం, ఆద్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.